నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

హాస్టల్ విద్యార్థుల పొట్టకొడుతున్న వార్డెన్స్ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ జడ్చర్ల



రెండు నెలలు గడుస్తున్న కొత్త మెనూ ప్రారంభించని జడ్చర్ల కళాశాల హాస్టల్స్. బీసీ కళాశాల హాస్టల్ వార్డెన్స్‌లను సస్పెండ్ చేయా లంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్. జడ్చర్ల బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టల్ లో రెండు నెలలు గడుస్తున్న కొత్త మెనూ కొనసాగడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. వార్డెన్ల నిర్లక్ష్యమే దీనికి కారణం అంటూ వారు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలంటూ ప్రభుత్వం చేపట్టిన కొత్త మెనూను జడ్చర్ల మండలంలో రెండు నెలలు గడుస్తున్న విద్యార్థులకి కొత్త మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా.పాత మెను ప్రకారమే నడుస్తుందని వారన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహమ్మదాబాద్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముందుగా గాదిర్యాల్ గ్రామంలో నవోదయ పాఠశాలకు నూతన భవనానికి భూమి పరిశీలించారు.చౌదర్పల్లి గ్రామంలో 3.72 కోట్ల వ్యయంతో 33/11 విద్యుత్ ఉప కేంద్రాన్నికి భూమి పూజ చేశారు. ఆయాగ్రామాలలో సిసి రోడ్లకు, అండర్ డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎలక్షన్ కన్నా ముందు ఇచ్చిన హామీలు ఒకటి ఒకటిగా అమలు చేస్తూ హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కరీ అనితారెడ్డి,ఎస్సీ పీవీ రమేష్,డి లక్ష్మణ్, ఏడీ మదిలేటి,తహసీల్దార్ తిరుపతయ్య,ఎంపీడీవో నరేందర్ రెడ్డి,ఏ ఈ సత్యం,డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు,మాజీ ఎంపీపీ శాంతిరంగ్య,నాయకులు సుంకి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సుంకిరెడ్డి రాజేందర్ రెడ్డి,యువనాయకుడు సుంకిరెడ్డి సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఈఎన్‌టి క్యాంపు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ జనరల్ దవాఖాన మహబూబ్ నగర్ ఈఎన్‌టి వైద్య బృందం ట్రాఫిక్ పోలీసులకు క్యాంపు నిర్వహించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హియరింగ్ క్యాంప్ లో మొత్తంగా 40 మంది పోలీస్ సిబ్బంది పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.వీరికి కావాల్సిన చికిత్స చేసి అవసరమున్నవారికి మందులు ఇచ్చామన్నారు.కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ భగవంత్‌రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్‌నాయక్,ఆడియాలజిస్ట్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు

ఎన్టీఆర్‌లో ఐఏఎస్ అకాడమీ ఏర్పాటుకు ఒప్పందం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని 21వ శతాబ్దపు ఐఏఎస్ అకాడమీ వారు ఆఫ్లైన్లో 5 సంవత్సరాల పాటు సివిల్స్ కోచింగ్ ఇవ్వడానికి ఇరువురి మధ్య ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. 21వ శతాబ్దపు ఐఏఎస్ చైర్మన్ అండ్ ఫౌండర్ పి కృష్ణ ప్రదీప్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మధ్య ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ మాట్లాడుతూ యూపీఎస్సి నిర్వహించే ఐఏఎస్ ఐపీఎస్ వంటి కోర్సులన్నీ ధనవంతులు మాత్రమే చదువుతారన్నారని అనుకుంటారు కానీ మీ జిల్లాలోని నిరుపేద కుటుంబంలో పుట్టిన మూషారాఫ్ అలీ ఫరూక్ ఐఏఎస్ అయినా విషయం గుర్తు చేశారు.ఉమా హరిణి, అనన్య రెడ్డి వంటి ఎందరో మీ జిల్లా నుంచే కలెక్టర్లుగా ఎదిగారంటూ వీరందరినీ ఆదర్శంగా తీసుకొని చదువుతే కలెక్టర్లు అవుతారని తెలిపారు.అలాగే ఈ ఐదు సంవత్సరాల కాలంలో 20 మంది విద్యార్థులను కలెక్టర్లుగా తయారు చేయడమే మా లక్ష్యం అన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ ,వైస్ ప్రిన్సిపల్ అండ్ కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ పద్మ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్ కిషోర్ కుమార్, కళాశాల కోఆర్డినేటర్ అనిత పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- నవాబ్ పేట

గ్రామాలలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.మంగళవారం నవాబుపేట్ మండల కేంద్రం పరిధిలోని ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి కూలీలతో మామేకమై వాళ్ల సమస్యలను తెలుసుకున్నారు.కూలీలకు పని సమయంలో తాగునీరు తప్పకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు ,వడదెబ్బ తగలకుండా నీటిలో ఓఆర్ఎస్ పాకెట్లు కలుపుకొని తాగాలని సూచించారు ,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ కూలీలకు పంపిణీ చేశారు.అదేవిధంగా లింగంపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ లో భాగంగా నిర్మిస్తున్న కొంగళ్ళ లక్ష్మి పౌల్ట్రీ షెడ్డును సందర్శించారు.కూలీలతో మాట్లాడుతూ షెడ్డు నాణ్యతగా ప్రణాళిక బద్ధంగా నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్ , ఏపీవో జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ స్వేత నవాబ్ పేట ఫీల్డ్ అసిస్టెంట్ జంగమ్మ లింగం పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల పరిధిలోని లింగం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శాలువా చారి,ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయురాలుగా పాఠాలు చెప్పి తమ ప్రతిభను కనబరిచారు. విద్యార్థులు చూడముచ్చటగా వేషధారణ ఆయి బ్లాక్ బోర్డులను ఉపయోగిస్తూ వారి యొక్క వాక్ చాతితో హావాభావాలతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనోపకరణములను ఉపయోగిస్తూ బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా స్వాతి,డిఈఓగాసభిత ఎంఈఓగాఅనూష కలెక్టర్‌గా మేఘన,ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాజ్ అయూబ్, రామేశ్వర్ ,శ్రీదర్,రవిందర్,రతన్ సింగ్ , రాజశేఖర్ ,సమీయుద్దీన్, నాగమణి, ప్రవీణ్ గౌడ్, రాధిక పాల్గొని ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు.

ముగిసిన మైసమ్మ దేవాలయ వార్షికోత్సవం

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కాకర్లపాడు సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ముగింపు కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ,ఆలయ కార్య నిర్వహణ అధికారి నర్సింలు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రముఖ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన చేసి అమ్మవారిని వేడుకున్నారు, దీంతో పాటు మంగళహారతి కార్యక్రమం తో ముగిసింది .ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు అమ్మవారి సేవలో నిమగ్నమై అమ్మవారి సేవకు పాత్రులు కావాలని కోరిన కోరికలు అమ్మవారు తీరుస్తుందని భక్తుల నమ్మకం, ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా వసతులు కల్పించేందుకు ఆలయ కమిటీ ఆలయ సిబ్బంది అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు .ఎలాంటి ఇబ్బందులున్న ,సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డ్ అసిస్టెంట్ గొర్ల గోపాల్ పూజారులు భార్గవ్ శర్మ శ్రీకాంత్ శర్మ కమిటీ సభ్యులు పాశం రామస్వామి మల్లేష్ పాశం శివరాజు రవీందర్ ఆంజనేయులు శాంతయ్య రమాదేవి బాలకృష్ణయ్య బాలస్వామి రవి, ఆంజనేయులు వెంకటరెడ్డి నారాయణరెడ్డి పాశం నరేందర్ కమ్మరి శ్రీనివాస్ బక్క బాలయ్య ఎండి మైనుద్దీన్ కట్ట వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి : సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ డైరెక్టరును కలవడానికి అంగన్వాడీ యూనియన్ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో కలవడానికి ప్రభుత్వ అనుమతితోనే వెళ్తుండగా,సంబంధంలేని టీచర్లను హెల్పర్లను మంగళవారం జిల్లాలో వివిధ మండలాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తిని ,జిల్లా సహాయ కార్యదర్శి సత్యయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు సరోజ, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, ప్రవీణ్‌ను అరెస్టు చేశారు.మండలాల్లోను అంగన్వాడీ టీచర్లను హెల్పర్లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి ఇచ్చి డైరెక్టర్ ను కలవడానికి రాష్ట్ర నాయకులు వెళితే జిల్లాల్లో మండలాల్లో అంగన్వాడీ టీచర్లను హెల్పర్లను సీఐటీయూ నాయకత్వాన్ని అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌కు అంగన్వాడీ నిర్వహణకు బడ్జెట్ తగ్గించి,అంగన్వాడీలను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి పరీక్షలు ప్రారంభం
- జిల్లాలో36 కేంద్రాలు
- హాజరుకానున్న 20869 మంది విద్యార్థులు
- పరీక్ష కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, చేతి గడియారల అనుమతి నిల్
- సెంటర్ల దగ్గర 144 సెక్షన్ విధింపు
- సీసీ కెమెరాల మధ్య కొనసాగనున్న పరీక్షలు




నవతెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రతి ఏడాది మాదిరిగానే విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ఇంటర్ ,పదవ తరగతి, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యలో నిర్వహించే పరీక్షల సమయం ఆసన్నం అయినది. ఇప్పటికే పరీక్షలు రాస విద్యార్థులలో భయాందోళన తొలగించేందుకు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు, పరీక్షలు రాసే విధానం మోడల్ పరీక్షలు పెట్టి విద్యార్థులలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. పరీక్షలు తప్పితే ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు గతంలో జరిగిన విషయం మనకు తెలుసు అలాంటి పొరపాట్లు జరగకుండా తల్లిదండ్రులు విద్యార్థులపై ఒత్తిడి సేవొద్దని నిపుణులు సూచనలు చేస్తున్నారు. కొన్ని పరీక్ష కేంద్రాలతో ఫర్నిచర్ సరిపడా ఉండాలని విద్యుత్తు వెలుతూ ఉండాలని కనీస సౌకర్యాలు కూడా లేకుండానే పరీక్షలు రాయిస్తారని విమర్శలు గతంలో ఉన్నాయి. అలాంటి పొరపాట్లు జరగకుండా ఈ ఏడాది ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొత్తం మొదటి ద్వితీయ సంవత్సర పరీక్షలు రాసేందుకు సిద్ధం అయ్యారు.

36 పరీక్ష కేంద్రాలు 20869 మంది విద్యార్థులు....

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ,గురుకుల విద్యాసంస్థలు కల్పి మొత్తం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఇంటర్ ఒకేషనల్ కలిపి 10922 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ 8226,, ఒకేషనల్ రెగ్యులర్ 1721, ప్రైవేటు 1600 పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యే వరకు గ్రామీణ ప్రాంతాల నుండి ఇతర దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. అదేవిధంగా పరీక్షల సమయాన్నిబట్టి బస్సుల రాకపోకలు కొనసాగాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలు విద్యుత్ అంతరాయం కలగకుండా వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, వేసవికాలం దృష్ట్యా పరీక్ష కేంద్రాల దగ్గర మంచినీటి సౌకర్యం తప్పక ఉండాలని తెలిపారు. అన్ని కేంద్రాలలో ఉక్కపోతను తగ్గించేందుకు ఫ్యాన్లు పనిచేసే విధంగా చూసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతి సెంటర్ దగ్గర హెల్త్ క్యాంపులు, పరీక్షలు పూర్తయినంతవరకు జిరాక్స్ సెంటర్ల మూసివేత ,144 సెక్షన్ విధించాలని సూచనలు చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు పరీక్షల సమయంలో ఫీజు మొత్తం చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులకు నేరుగా ఓటిపి పంపించాలని, ఆ ఓటీపీ ఆధారంగానే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.





ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించే పరీక్షల కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షలకు ఒక నిమిషం నిబంధన వర్తించదు అని , 5 నిమిషాలు అలస్యమైన అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాల దగ్గరికి చేరుకోవాలని సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు పరీక్ష కేంద్రాల దగ్గర కనీస సదుపాయాలు తాగునీరు ,ఫర్నిచర్, విద్యుత్తు వెలుతురులు గాలి వీచే విధంగా ఏర్పాట్లు చేశారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని విద్య నిపుణు లు సూచన చేశారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం



ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు పకడిబందిగా ఎలాంటి తప్పులు జరగకుండా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

కౌసర్ జహాన్.
ఇంటర్మీడియట్ విద్యాధికారిని
మహబూబ్‌నగర్ జిల్లా

చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మోహన్ రావు లతో కలిసి లికలెక్టర్ విజయేందిర బోయిలి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,లి యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందన్నారు.సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,పై విషయాల గురించి సమావేశం నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను,సంక్షేమ వసతి గృహాలను రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో విద్యుత్, వ్యవసాయ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా సమ్మెకు సిద్ధం కండి: సీఐటీయూ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మికులందరూ సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ జిల్లా విస్తృతస్థాయి సమావేశం దీప్లా నాయక్ అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక ఉద్యోగ వ్యతిరేక లేబర్ కోడు ల కు వ్యతిరేకంగా సమ్మెకు సిద్ధం కావాలన్నారు. సమ్మె ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, కార్మిక వర్గానికి ఆయన పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచి కార్మిక వర్గం పై భారం వేస్తూ, బడ్జెట్లో కార్మిక వర్గానికి మొండిచేయి చూపించారన్నారు. కనీస వేతనాల కోసం, పీఎఫ్ కోసం ఇతర కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు.అనంతరం జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలు పరచాలని సర్వే నిర్వహించి ప్రభుత్వం పైన సమర శంఖం పూరించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 6,7 తేదీల్లో ప్రదర్శనలు సభలు జరపాలన్నారు. జీపీ, మున్సిపల్, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు నెలనేల ఇవ్వాలన్నారు. 3నెలల పెండింగ్ వేతనం తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నుల్లో మరణించిన కార్మికులకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు.నవాబ్ ఎట్ మండలం గురుకుంట గ్రామంలో గ్రామ పంచాయతీ వర్కర్ రంగమ్మ కు రెండు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. మహమ్మదాబాద్ మండల కేంద్రం గ్రామపంచాయతీ వర్కర్ వెంకటయ్యకు ట్రాక్టర్ మీద నుంచి కిందపడి నడుము విరిగింది. ఆయన వైద్య ఖర్చులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానించామన్నారు. ఇందులో జిల్లా నాయకులు చంద్రకాంత్, వరదగాలన్న, గోనెలరాములు, వేణుగోపాల్ ,వెంకటేష్ గౌడ్, పెంటయ్య శివరాములు, వెంకటయ్య, వెంకటేష్, రాజ్ కుమార్, రాములు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అఖిల భారత పద్మశాలి సంఘం 17 వ మహాసభ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8 వ మహాసభలను పురస్కరించుకుని రూపొందించిన పోస్టర్ ను అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి డా. పానుగంటి బాలరాజ్ ఆవిష్కరించారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన పద్మశాలి సంఘం సమావేశంలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మార్చి 9న నిర్వహించే పద్మశాలి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి సూర ప్రతాప్, దాసు వెంకటేష్, జిల్లా టీపోపా అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్, జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెంచె సుభాష్ చంద్రబోస్, థ్రిఫ్ట్ సొసైటీ సి.ఇ.ఓ. జన్ను వెంకటేష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పల్లాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శి కోడి రాజశేఖర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం కార్యదర్శి వాసి రాజు,పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు నీలి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశం

నవతెలంగాణ- నవాబ్ పేట

సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్ లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ(జనరల్ బాడీ) సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ తెలిపారు.కావున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జాతీయ కార్యవర్గ సభ్యులు,జిల్లా అధ్యక్షులు,జిల్లా ఇంచార్జ్ లు, మండల అధ్యక్షులు పాల్గొని పలు అంశాలపై చర్చలు జరిపి తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశమునకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు. కావున ఎల్ హెచ్ పి ఎస్ ముఖ్య నాయకులు హాజరు కావలసిందిగా విస్లావత్ చందర్ నాయక్ కోరారు.

ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ఎదుగాలి : తహసీల్దార్

నవతెలంగాణ- హన్వాడ

విద్యార్థులు ఉన్నత లక్ష్యం తో చదివి మంచి పేరు తీసుకొని రావాలని తహసీల్దార్ కిష్ట్యానాయక్ అన్నారు మంగళవారం మండలపరిధిలోనిదొర్రితండా ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా విద్యార్థులు నిర్వహించారు.ఈకార్యక్రమనికి తహసీల్దార్ కిష్ట్యానాయక్ హాజరై మాట్లాడారు.. విద్యార్థుల కు మంచి విద్య బుద్దులు నేర్పి వారి ఉన్నతికి తోడ్పాడాలన్నారు మండల విద్యాధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి కి పటిష్టమైన పునాది వేసేది ప్రాథమిక ఉపాధ్యులన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ఉపాధ్యాయులు మల్లేష్ ను పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు పుల్లయ్యను అభినందిచారు.కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, టీసీటీఏ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ ,మండల అధ్యక్షులు మల్లేష్ ,మాజీ జడ్పీటీసీ రమణారెడ్డి, పాఠశాల ప్రాధనోపాధ్యులు ప్రకాష్ ఉపాధ్యాయులు, విజయమోహన్ శివరాజ్ ,ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ లక్ష్మి ,జుక్యానాయక్ ,లక్ష్నాయక్ ,కుర్మయ్య, సిఆర్పీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్ ,పెన్స్ పంపిణీ

నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబుపేట్ మండలంలోని పలు గ్రామాలలో మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గోనయో ఫౌండేషన్ తరపున ప్యాడ్స్ ,పెన్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవాబుపేట మండల విద్యాశాఖ నాగ్యనాయక్ హాజరై మాట్లాడారు. మీలాంటి యువత ఇలాగే నిరంతరం సమాజం కొరకు పాటుపడుతున్నందున అందర్నీ అభినందించారు, అలాగే సమాజంలో అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్న గోనయో బృందాన్ని చదువుతున్న పిల్లల్ని ప్రోత్సహిస్తూ,అలాగే విద్యార్థుల భవిష్యత్తు ఉద్దేశిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గోనయో సభ్యులు హన్మగళ్ల బాల్ రాజు, రవీందర్, శ్రీధర్, ఆకాష్ ,హర్ష సాయి, చింటూ సిద్ధు,వినయ్, వినోద్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని యారోన్పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం మంగళవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రాఘవేందర్ ఎంఈఓగా, విష్ణు తేజ ,డీఈవోగా విగ్నేష్, ఉపాధ్యాయులు శివ, శ్రీశైలం, సంధ్య, హర్షవర్ధన్, ప్రశాంతి లు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్, ఎంఈఓ గోపాల్ నాయక్ రవికుమార్ పంచాయతీ కార్యదర్శులకు లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సీఆర్ పి కిషన్‌నాయక్‌యాదయ్య, విష్ణు, మైభయ్య,ఉపాధ్యాయులు స్వామి పాల్గొన్నారు

ఇంటర్మీడియట్ పరీక్షలుకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్షల సందర్భంగా ప్రిన్సిపాల్ మద్దిలేటి ఆధ్వర్యంలో ఇన్విజిలెటర్స్ తో ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ గురించి సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి మొదటి,రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలను ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఉండును.విద్యార్థులు ఉదయం 8-30 కి పరీక్షల హాల్ లో చేరవలెనని తెలిపారు.పరీక్షలకు మొబైల్ ఫోన్స్, వాచెస్,ఇతర ఎలక్ట్రానిక్ గూడ్స్ అనుమతి లేదని సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగునని ,కళాశాల ఆవరణలో 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు.విద్యార్థులు 12 గంటల వరకు పరీక్ష లో ఉండవలెనని సూచించారు.చీఫ్ సూపెర్టిండెంట్ యూ మద్దిలేటి డిపార్మెంటల్ అధికారిగా నందిశ్వర్ పరీక్షల ఇన్ స్పెక్షన్ ఆఫీసర్ గా జయరాం నాయక్ ఉన్నారని చెప్పారు .

మిడ్జిల్ : ఇంటర్మీడియట్ కు పరీక్ష ఖర్చు విద్యార్థులందరూ ఉదయం 8 ,45 నిమిషాలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతయ్య చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఇన్విజిలేటర్స్ కు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి సంవత్సరం పరుషరాశి విద్యార్థులు 196 ద్వితీయ సంవత్సరం పరీక్ష రాసే విద్యార్థులు 169 విద్యార్థులు మొత్తం 365 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజల చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఎస్సై విక్రం ఆధ్వర్యంలో చట్టాలపై నేరాలపై ఆత్మహత్యలపై మత్తు పదార్థాలపై కళాజాత బృందం ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని కుటుంబ సభ్యుల గురించి ఆలోచన చేయాలని సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. యువత అధికంగా మద్యం గంజాయి మత్తు పదార్థాలు సేవించి అనారోగ్యానికి పాలు అవుతున్నారని అన్నారు. గృహిణులు యువకుల క్షణికావేశంలో కుటుంబ సభ్యులతో గొడవలతో ఆత్మహత్యలు చేసుకోకూడదు అని అన్నారు కుటుంబ కలహాలపై కౌన్సెలింగ్ తీసుకోవాలని అన్నారు. మానవ అక్రమ రవాణా జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం అందించిన వారిని గోప్యంగా ఉంచుతామని అన్నారు.కార్యక్రమంలో కళాజాత బృందం స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాకర్జాలలో సీసీ రోడ్డు ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కాకజ్జాల గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనాలతో ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఉమర్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ గ్రామాల అభివృద్ధి చేయడమే ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్ ఆంజనేయులు నర్సింలు చిన్న చెన్నయ్య గోవు యాదయ్య కావలి యాదయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న చించోడ్ అభిమాన్యు రెడ్డి

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో కీ 'శే " కొర్ర గేగ్య నాయక్ కుమారుడు అయినా కొర్ర వినోద్ వివాహ వేడుకల్లో హజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్య రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్య నాయక్, సేవ్య నాయక్, కిషన్ నాయక్, హతీరామ్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలు, సభలు, సమావేశాలు నిషేధం

• ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ సభలు నిషేధమని ఎస్పీ రావుల గిరిధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి ఒకటి నుండి 31 వరకు 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీస్ అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి కూడే విధంగా కార్యక్రమాలు నిర్వహించొద్దన్నారు. అనుమతులు లేకుండా పై విధంగా తెలిపిన కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. ప్రజా జీవనానకి ఇబ్బందులు కలిగేటటువంటి పనులు చేయకూడదని, సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మత ల మధ్య చిచ్చు పెట్టేటటువంటి అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని, వీటిని ఉల్లంఘించిన వారిపై 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష కు అర్హులు అవుతారని ఆయన తెలిపారు. ఈ నిబంధనలు అందరూ పాటించాలని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని అయన తెలిపారు.

చిట్యాల గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి మండలం చిట్యాల గ్రామాన్ని వనపర్తి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని కోరుతూ మంగళ వారం గ్రామ నాయకులు రఘుపతి రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



నవతెలంగాణ-ఆత్మకూరు

అంగన్‌వాడీ ఆయాలకు 2021 జూలై నెల నుండి డిసెంబరు వరకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. ఆత్మకూరు సీడీపీఓ కార్యాలయం ఎదుట పెండింగ్ వేతనాలు విడుదల చేయాలంటూ మంగళ వారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఆయాలు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని కొత్తకోట, మదనపురం, అమరచింత మండలాల్లో పని చేస్తున్న పదిమంది ఆయాలకు వేతనాలు విడుదల చేయకపోవడంతో ఆందోళన గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెండిగ్ వేతనాల కోసం పలుమార్లు ఆత్మకూరు సిడిపిఓ, డీడబ్ల్యూకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. 2024 మార్చి నుండి 2025 జనవరి వరకు మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించిన వారికి పది నెలపాటు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక వర్గమైన ఎస్సీ ఎస్టీలకు చెందినవారి పెండింగ్ వేతనాలు విడుదల చేయడంలో అధికారులు మొండి వైఖరి మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, గాయత్రి, రామేశ్వరి, మనిషా, శిరీష, రాజేశ్వరి, ప్రేమలత, సైదాబీ, హుస్సేన్‌బీ, జయమ్మ, అనిత, కవిత మధురి, ఇందిరమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

• సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బాల్‌రెడ్డి



నవతెలంగాణ-వీపనగండ్ల

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోపాల్ దిన్నే గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు , డ్రైనేజీల సమస్యలు ఉన్నాయని, గ్రామానికి ఒక బస్సు మాత్రమే వస్తుందని మండల కేంద్రానికి ఉదయం వివిధ పనుల కోసం వెళ్లాలంటే ప్రజలు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. గ్రామానికి మరో బస్సు వేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు కానీ గ్రామాల్లో 40 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ చేశారన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల్లో ఉన్నవారికి డబ్బులు వేశామని పాలకులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో చాలామంది రైతులకు రైతు భరోసా అంద లేదన్నారు. పెంచిన పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు, ప్రతి మహిళకు రూ.2500 కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, రాముడు, రంగస్వామి గౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై సర్వే



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండలంలోని కొంక నోనిపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెండవ రోజు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జీ.ఎస్.గోపి, మండల నాయకులు బి.వెంకటేష్, ఎస్ అజయ్ మాట్లాడుతూ గ్రామంలో ఒకటో వార్డులో పడిపోయిన ఇండ్ల మధ్య కంప చెట్లు పెరిగాయని వాటిని తొలగించాలని, నాలుగో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇండ్ల ముందల మురుగునీళ్లు పారుతుండడంతో నడిచేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతన డ్రైనేజీ, సీసీ రోడ్లు నూతనంగా నిర్మించాలని, ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామం నుండి కురుమూర్తి జాతర వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మించి ప్రజలకు రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని కోరారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి భవనం లేక చిన్నారులు ఇబ్బందలు పడుతున్నారని, ప్రాథమిక పాఠశాలలో వానాకాలంలో వర్షం నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంగంబండా రిజర్వాయర్ కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలన్నారు. సర్వేలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి డి.మహేష్, మొగిలి, అంజిరెడ్డి, మోహన్, నాగరాజు, శివ, హరీష్, విష్ణు, వెంకటేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అకట్టుకున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయి జాతీయ హరిత దళం సైన్స్ ఎగ్జిబిషన్ ఎన్జిసి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేస్ట్ టువెల్త్ థీమ్ ద్వారా పలు ప్రదర్శనలు చేసి, వాటి అంశాలపై వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సయ్యద్ అబ్దుల్ ఘని ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శనలపై తిలకించి అభినందించారు. అనంతరం ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్జిసి ఆఫీసర్ సుదర్శన్‌రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏఎంఓలు మహేందర్, యుగంధర్, సుబ్బలక్ష్మిమండల విద్యాధికారి ఫారూఖ్ హుస్సేన్, కొత్తకోట మండల విద్యాధికారి కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయ సిబ్బంది,ఎన్జిసి ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్‌పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగు లక్ష్యం చేరుకోవాలి

• వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లాలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ఆయిల్‌పాం సాగు విస్తరణ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయిల్ పాం సాగు విస్తరణపై వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో ఆయిల్ పాం సాగు విస్తరణ లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఏడాదిలో 6,548 ఎకరాలలో ఆయిల్ పాం సాగు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ఆయిల్ పాం సాగు వైపు మళ్లే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఆయిల్ పాం సాగు వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించి పంట మార్పిడి దిశగా ముందడుగు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. దీనిపై రైతుల్లో ఏమైనా అపోహలు ఉంటే తొలగించాలన్నారు. ఆయిల్ పాం సాగుకు సంబంధించి జిల్లాలు ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, ఇప్పటికే ఈ పంటపై మంచి లాభాలు సాధిస్తున్న రైతుల పొలాల వద్దకు పర్యటనకు తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లెలో ఇటీవల శంకుస్థాపన చేసిన ప్రీ యూనిక్ ఆయిల్ పాం ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశం చారు. తద్వారా రైతులలో విశ్వాసం కల్పిం చడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి గోవిందు నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, ఎంఏఓలు, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోండి

ఈనెల 31 నాటికి కచ్చా లే అవుట్‌లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పించిన 25 శాతం ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించేందుకు మంగళవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానర్లు, లే అవుట్ రైటర్లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్లు తీసుకున్నవారు జిల్లాలో 29 వేల మంది ఎల్ఆర్ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 38 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25 వేల మందికి నోటీస్‌లు జారీ చేసినప్పటికీ ఫోన్ నెంబర్లలో తేడాలు, చిరునామాల్లో తేడాలు ఉండటం వల్ల అవి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి చేరడం లేదన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్ఆర్ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత స్థలం లేదా చెరువు , కుంట కింద లేకుంటే ప్లాటు యజమాని ఫోన్‌కు నేరుగా ఎంతడబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్ఆర్ఎస్ తిరస్కరణకు గురైతే చెల్లించినచిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు బిల్డర్లు లేఔట్ ప్లానర్లు టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అంచనా బడ్జెట్ రూ.45.11 కోట్లు

వనపర్తి మున్సిపాలిటీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.45.11 కోట్ల వార్షిక అంచన బడ్జెట్‌ను కలెక్టర్ ఆమోదించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన 2024-25 సవరించిన బడ్జెట్, ఇప్పటివరకు అయిన ఖర్చు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.26.36 కోట్ల అంచనా బడ్జెట్‌ను ప్రతిపాదించగా 2025 సవరించిన బడ్జెట్ విలువ రూ.39.28 కోట్ల ఆదాయంగా పద్దులో చూపించారు. ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 11.67 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 45.11 కోట్ల ఆదాయం వివిధ మార్గాల ద్వారా సమకూర నున్నట్లు అంచనా వేశారు. ఇందులో నుంచి 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించినట్లు చూపించారు. పురపాలికలో 33 వార్డుల అభివృద్ధి కొరకు దాదాపు 22.26 కోట్లు కేటాయించారు. ఒక్కో వార్డుకు దాదాపు 60 లక్షల వరకు ఖర్చు చేయనున్నారు.

ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిధులు సమకూర్చు కుంటేనే అభివృద్ధి సాధించని సూచించారు. అన్ని పురపాలికల్లో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, నల్ల బిల్లులు, ఎల్ఆర్ ఎస్‌పై పూర్తి దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేరు , మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.

పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

• పంటలకు నీరందించండి
• సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు జబ్బార్



నవతెలంగాణ - మదనాపురం

పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులపై చిన్న చూపు చూస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదిహేను మాసాలు అయినా పంటలకు నీరు అందించకుండా పబ్బం గడుపుతోందని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎండి.జబ్బార్ అన్నారు. మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లి, అజ్జకొల్లు గ్రామ రైతులతో సీపీఎం జిల్లా బృందం పర్యటించి పంటల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తూ, సాగునీటి సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్-2 ఏను కుంట రిజర్వాయర్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టులో వందల ఎకరాల పంటలు ఎండిపోతుంటే రైతులకు నీరు అందించకుండా అటు అధికారులు,ఇటు నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం హాస్యా స్పదంగా ఉందన్నారు. దాదాపు పది కిలో మీటర్ల మేర వరకు కొత్తకోట, మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల రైతుల పంటలకు కెనాల్ ద్వారా నీళ్ల వెళతాయని, ఆ కాలువలో ముళ్ల కంప, జమ్ముతో నిండి నీళ్ల రాక రైతులు అయోమ యానికి గురవుతున్నారన్నారు. అష్ట కష్టాలు పడి వరి పంటలను పడించుకుంటున్నారని, ప్రస్తుతం ఎండాకాలం కావడంతో పంటలు ఎండిపో తున్నాయన్నారు. వెంటనే రైతులను ఆదుకొని నష్టపరి హారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీటి కాలువలు పూడికతో మూసుకపోయినా కాంగ్రెస్ నాయ కులకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. ఏను కుంట రిజర్వాయర్ భీమా ఫేస్ట్-2 పరిధిలోని అధికారులు ఎస్ఈ, ఈ ఈ, ఏఈ, స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కాలువ సమస్యలను పట్టించుకోవాలని సీపీఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో ఎక్కడ సమస్యలను అక్కడనే తిష్ట వేశాయన్నారు. వారం లోపు సాగునీటి సమస్యలను పరిష్క రించాలని లేకుంటే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున జిల్లా ఉన్నతాధికారుల ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యవర్గ సభ్యులు జి.ఎస్.గోపి, మండల కార్యదర్శి వెంకట్ రాములు, నాయకులు వెంకటేష్, చెన్నయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయండి

• జిల్లా ఇంటర్ విద్యాధికారి అంజయ్య



నవతెలంగాణ- వనపర్తిరూరల్

ఇంటర్ పరీక్షలను విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హాల్ టికెట్ పై క్యూఆర్ కోడ్ ముద్రించబడి ఉంటుంది దానిని స్కాన్ చేస్తే మీ సెంటర్ ఎక్కడ ఉంది ఎంత దూరంలో ఉన్నదో ఎంత సమయం పడుతుందో మొదలైన వివరాలు తెలుస్తాయి కాబట్టి సరైనటువంటి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పరీక్షకు వెళ్లే ముందు తిని వెళ్లాలని, హాల్ టికెట్, పెన్ , మొదలైనవి సరిచూసుకోవాలని, సెల్ ఫోన్, చేతి గడియరం, క్యాలిక్యులేటర్, ఇతర ఎల క్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని 8:30కి పరీక్ష హాలు లోనికి అనుమతిస్తారు కాబట్టి సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

ఇంటర్ రీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023 సి ర్ పి స చట్టం అమలులో ఉంటుందని పరీక్షలు జరుగు సమయంలో పరీక్ష కేంద్రాల సమీపాలలో ఉన్న టువంటి జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, పరీక్ష కేంద్రానికి 500 మీటర్ల వరకు ప్రజలు గుమి కూడి ఉండరాదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాలకు పరీక్ష పత్రాలు వెళ్లే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ ఉండాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా మనోజ్ డీఈఓ అశోక్ ఎంఈఓ హర్ష జిల్లా కలెక్టర్గా హర్షవర్ధన్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారి విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రధానం

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను విద్యార్థులు నిర్వహించుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

భారీ కంటైనర్‌ను ఢీకొన్న డీసీఎం

నవతెలంగాణ- పెబ్బేర్

ఆగి ఉన్న కంటైనర్‌ను రెండు డీసీఎంలు ఢీకొనడంతో 44వ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మంగళవారం ఉదయం పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై హైదరాబాదు నుండి కొత్త కార్ల తో లోడ్ తో బెంగళూరు వైపు వెళ్తున్న భారీ కంటైనర్ టైర్ పంచారు కావడంతో రోడ్డు పక్కన ఆపి ఉంచారు. హైదరాబాదు నుండి కర్నూలు వైపు వెళ్తున్న డీసీఎంను మరో డీసీఎం ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో రెండు డీసీఎంలు ఢీకొని భారీ కంటైనర్ను డీసీఎం ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదంలో కంటైనర్ లో ఉన్న రెండు కొత్త కార్లు దెబ్బతిన్నాయి. మూడు వాహనాలు రోడ్డుపై పడడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వాహనాలను రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చేశారు.

మహిళా సాధికారతతోనే సమగ్రాభివృద్ధి

• సీనియర్ న్యాయమూర్తి రజిని



నవతెలంగాణ-వనపర్తి రూరల్

మహిళా సాధికారతతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజిని అన్నారు. మంగళవారం వనపర్తి ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వార్షికోత్సవంలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను చట్టాలను వినియోగించుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాల్య వివాహాలతో మహిళల అభివృద్ధికి భంగం కలిగించిన వారిపై చట్టరీ చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. బాలికలకు మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నాయని ఆమె తెలిపారు. బాల్య వివాహాల చట్టం, ఫోక్స యాక్ట్ బాల కార్మికుల చట్టం, మోటార్ వెహికల్ చట్టాల గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది చాంద్ పాషా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

• మండల వైద్యాధికారి రాజశేఖర్



నవతెలంగాణ- వీపనగండ్ల

గ్రామాల్లో వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు హెల్త్ సూపర్వైజర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం టీబీ వంద రోజుల కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని అన్ని గ్రామాలలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని కార్యక్రమంపై వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. వ్యాధిగ్రస్తులకు విధించిన మేరకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటూ మందులు వాడాలని కోరారు. ఎన్సీడీ స్కానింగ్, ఆస్పత్రి ప్రసవాలు ఏసిఎన్ సి రిజిస్ట్రేషన్ టార్గెట్లవారీగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హెమవర్ధన్, శ్వేతా, కరుణశ్రీ, సూపర్వైజర్స్ కమలమ్మ, విజయ్ కుమారి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవరణలో ఆర్థిక అక్షరాస్యత పై సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ అనే నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల యొక్క ఆర్థిక అవసరాలను తీర్చడంలో బ్యాంకులో ప్రముఖ పాత్ర వహిస్తాయని, అలాగే డిపాజిట్లు, రుణాలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాలు, ఇటీవల కాలంలో పెరిగిన ఆర్థిక సైబర్ మోసాలు ఇలాంటి విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దినేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ రెడ్డి, క్యాషియర్ యాస్మిన్, రిజర్వ్ బ్యాంక్ సీనియర్ కౌన్సిలర్ శశికళ, శివ, పెద్ద ఎత్తున ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

పాఠశాలల తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని వట్టెం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోట్రల్ గడ్డ ప్రాథమిక పాఠశాలను మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్యను 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులపై వాకబు చేశారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వట్టెం ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటించి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కోట్రల్ గడ్డ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో కోటాల గడ్డ ప్రధానోపాధ్యాయులు పాష పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-తెలకపల్లి

ఈనెల 5 నుంచి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏఆర్ లక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ పరీక్ష సెంటర్‌లో మొత్తం తెలకపల్లి మండల కేంద్రంలోని మూడు ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు. టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల, కేజీబీవీ కళాశాల, ఆర్‌జీ.రెడ్డి సహకార జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 253, ద్వితీయ సంవత్సరం 255 మంది విద్యార్థులకు 1 డిపార్ట్‌మెంట్ అధికారి, 14 మంది ఇన్విజిలేటర్లను 14 పరీక్ష గదులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈనెల 5 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్ష సమయం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై బి.నరేష్, పోలీసు అధికారుల సహకారం తీసుకోనున్నట్లు తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8.45గంటలకి విధిగా సమయానికి పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షకు వచ్చేటప్పుడు హాల్ టికెట్ తప్ప ఇలాంటి ఎలక్ట్రానిక్, సెల్‌ఫోన్స్, బుక్స్ తీసుకురావద్దని తెలిపారు.

జాతీయ యువజన అవార్డుకు శివ కుమార్ ఎంపిక..!

నవతెలంగాణ- కల్వకుర్తి



పట్టణానికి చెందిన గుడ్లనరం శివ కుమార్ నేషనల్ యూత్ అవార్డుకు ఎంపికయ్యారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందించే ఈ అవార్డును ఈ నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో శివ కుమార్‌కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా ఈ అవార్డును అందుకోనున్నారు. శివ కుమార్ చిన్న వయసు నుంచే దాదాపుగా నేటికీ 13 ఏళ్లుగా స్వామివివేకానంద సేవా బృందం పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలు, అవయవధానం చేసి ఆదర్శంగా నిలిచినా తీరు, రైతుల కోసం సోషల్ మీడియా ద్వారా చేస్తున్న కృషికి ఈ అవార్డు లభించిందని తెలిపారు. శివ కుమార్ మాట్లాడుతూ నేషనల్ యూత్ అవార్డును ఆదర్శంగా భావించి రానున్న రోజుల్లో సమాజంలో యువతకు ఆదర్శంగా, పేద ప్రజలకు అండగా, పర్యావరణ పరిరక్షణ పై, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమలు ప్రజల్లోకి తీసుకెళ్లి మరిన్ని మంచి పనులు చేస్తానని తెలిపారు. శివ కుమార్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల కుటుంబ సభ్యులు, పలువురు అభినందిస్తున్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి సన్మానం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని సుద్దకల్ గ్రామ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాయకులు వినతిపత్రం అందజేశారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నిటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగార్జున గౌడ్, శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లింగమయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, కాశిరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నమూన ఇల్లు పూర్తి

నవతెలంగాణ-అచ్చంపేట



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం విజయవంతంగా అమలు చేయడానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సూచన మేరకు మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో ఇందిరమ్మ నమూనా ఇల్లు పూర్తి చేశారు. బేస్‌మెంట్ వరకు లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ వరకు లక్ష యాభై వేలు, స్లాబ్‌కు లక్ష యాభై వేలు, ప్లాస్టిక్ తలుపులు, కరెంటు, లాటిన్ బాత్రూం లక్ష రూపాయలు నమూనాలు పూర్తి చేసినట్లు గృహ నిర్మాణ శాఖ డీఈ ఆనంద్ రెడ్డి మంగళవారం నవతెలంగాణతో తెలిపారు. ఈనెల 7న స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించనున్నారు. పైలట్ గ్రామాలలో మొదట ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతంగా అమలు చేయడానికి కృషి జరుగుతుంది. అచ్చంపేట నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేశారు. అచ్చంపేట మండలం అంకిరోనిపల్లి, అమ్రాబాద్ మండలం తుర్కపల్లి, బల్మూరు మండలం జింకుంట, లింగాల మండలం అవసలికుంట, వంగూరు మండలం మిట్టసడగోడు, చారకొండ మండలం గోకారం, పదర మండలంలో గానుగులపెంట గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేశారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని లబ్ధిదారులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయడానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.


సర్కార్ విద్యార్థులు సందర్శన యాత్రలు

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులును ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా వట్టెంలోని నవోదయ పాఠశాలను సందర్శించడం జరిగిందని పాఠశాల రాజ్యస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సందర్శనలో భాగంగా ఆ పాఠశాలలోని ఉన్న ఇన్నోవేటివ్ అంశాలు, ప్రయోగశాలను, ఇతర మౌలిక వసతులను, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు మొదలైన వాటి గురించి పరిశీలించి తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి పురాతన మర్రి వృక్షాన్ని, ఎకో పార్కును, జంతు ప్రదర్శనశాల అనంతరం దాని సమీపంలో గల మయూరి పార్క్‌ను సందర్శించి వివిధ రకాల మొక్కలను చూశారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీధర్, అజ్మతుల్లా, శ్యాం సుందర్ గౌడ్, శ్రీనివాసులు తదితరులు థఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వంగూరు : వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి తండా పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తన నిత్యజీవితంలో టీచర్ ఐతమని వారు సంతోషాలను వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులైన విద్యార్థులకు బహుమతులను మాజీ సర్పంచ్ బుజ్జీ సూర్య నాయక్, కోటి నాయక్, మంగ్య నాయక్ చేతుల మీదుగా ప్రధానం చేశారు.

మార్చి 2025 నాటికి ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



ఎల్ఆర్ఎస్ ప్రక్రియ మార్చి 2025 నాటికి పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, డీఎల్‌పీఓ, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్. ప్రక్రియపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని, అందులో భాగంగా బస్టాండ్‌లు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు, ప్రజా సమూహ కేంద్రాలు, వాట్సాప్ స్టేటస్ ద్వారా ఎల్ఆర్ఎస్ ప్లాట్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రకటల ద్వారా అవగాహన కల్పిస్తూ, ప్రకటనలు, బ్రోచర్లు, వార్తాపత్రికల ద్వారా సమాచారాన్ని విస్తృతంగా ప్రాచుర్యం కల్పించాలని తెలిపారు. 2025 మార్చి 31 లోపు రెగ్యులరైజేషన్ చార్జీలు చెల్లించిన అభ్యర్థులకు 25శాతం రాయితీ లభిస్తుందని ప్రచారం కల్పించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎల్‌టీపీ (లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించాలని, ప్రతి మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు అధికారులను ఆదేశించారు.

ఎస్ఎల్‌బీసీ ప్రమాద సంఘటనలో..

కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

- గంటకు 800 టన్నుల మట్టి బయటికి చేరవేత
- ఢిల్లీ నుంచి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలు వేగవంతం

నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లాలో అమ్రాబాద్ మండలం దోమలపెంట ఎస్ఎల్‌బీసీలో జరిగిన ప్రమాదంలో సహాయక అధికారులు ముమ్మరం చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం భారీ యంత్రం కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌పై సమీక్ష సమావేశాన్ని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న బృందాల అధికారులతో జరిగిన సమీక్షలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు(ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డీజీపీ నాగిరెడ్డి, టీఎస్-ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్



రెస్క్యూ, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు. టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, మైనింగ్, ఫైర్ సర్వీసెస్ బృందాల కృషి, ర్యాట్ మైనింగ్ ప్రత్యేకతలు, ప్లాస్మా కట్టర్స్ వినియోగం వంటి అంశాలపై సమీక్ష జరిగింది. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయడం, బృందాల మధ్య సమన్వయం పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రౌండ్ పేనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగాలను గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకురానున్నట్లు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారుతున్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక బృందాలకు అవసరమైన ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు.



వైభవంగా రాయలగండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూలు జిల్లా పదర మండలం రాయలగండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 10గంటలకు చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ అనురాధ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టు వస్త్రాలు అందించారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల



నుంచి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ 400 ఏండ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదన్నారు. పల్నాడు యుద్ధసమయంలో యుద్ధ ప్రావీణులను మరింత ప్రావిణ్యత పెంచేలా ఈ స్థలంలో యుద్ధ నైపుణ్యాల శిక్షణ ఇచ్చారన్నారు. ఆది నుంచి ఇప్పటి వరకు మాల దాసరులే పూజారులుగా కొనసాగుతున్నారన్నారు. బ్రహ్మనాయుడు కాలానికి చెందిన రేచర్ల గోత్రానికి సామాజిక వర్గానికి చెందిన వారు అత్యధికంగా పూజలు చేస్తారని, అలాగే కార్యక్రమంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు ఈ ఆలయాన్ని సందర్శిస్తున్నారని గుర్తు చేశారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం, బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగానే మా తండ్రి గుడిసెల వెంకటస్వామి అందరూ ముద్దుగా పిలుచుకునే కాకా పేరున తప్పక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రాయలగండి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు. ఆలయ చరిత్రను రాష్ట్ర ప్రజలకు తెలిసేలా తన వంతు సహకారం అందిస్తానన్నారు.

బైపాస్ రోడ్డు పనుల్లో దుమ్ము

- ఇబ్బంది పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-చారకొండ



జడ్చర్ల - కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండలో బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో మిషన్లు, టిప్పర్లు తిరుగుతున్నప్పుడు దుమ్ము చాలా ఎక్కువగా వస్తుంది. దుమ్ము ఎక్కువగా రావడం వలన చుట్టుపక్కల ఉన్న ఇళ్లలోకి దుమ్ము ప్రవేశించి ఇంట్లో ఉన్న వస్తువులు మొత్తం దుమ్ము మయం అవుతున్నాయి. దుమ్ము వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పనులు జరుగుతున్న సమయంలో రోడ్డుపై ట్యాంకర్ల ద్వారా నీళ్ల చల్లండంటే ఎవరూ పట్టించుకుంటలేరు. రోడ్డు కాంట్రాక్టర్‌కి, సూపర్వైజర్‌కి చెప్పిన ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి, రోడ్డు సూపర్వైజర్ స్పందించి పనులు జరుగుతున్న సమయంలో రోడ్డుపై నీళ్లచల్లి దుమ్ము నుంచి ఉపశమనం కలిగించాలని ప్రజలు వాపోతున్నారు.

బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వీరాంజనేయులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామీణ ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కల్వకోల్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బ్యాంకు పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజలు డబ్బు పొదుపు చేసుకోవడానికి బడ్జెట్‌ను రూపొందించుకోవాలని అనవసరమైన ఖర్చులను తగ్గించి అవసరమైన వాటినే ఖర్చు చేసి మిగతా డబ్బులను భవిష్యత్తుకు ఉపయోగపడేలా పొదుపు చేసుకోవాలని ఆయన సూచించారు.



ప్రైవేటు సంస్థల వ్యక్తుల నుంచి అప్పు తీసుకుంటే అధిక వడ్డీ వసూలు చేస్తారని అప్పు తీసుకున్న సభ్యులకు, కుటుంబాలకు ఆర్థికంగా నష్టం కలుగుతుందని ఇతర విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. బ్యాంకులు అందించే సేవింగ్స్ రుణ సదుపాయాలను, భీమా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ వాడకంపై అవగాహన లేని వ్యక్తుల బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితో పంచుకోరాదని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ఇన్సూరెన్స్‌లు, అలాగే బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్ రావు, బిజినెస్ రెస్పాండెంట్ రాముడు, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎండి.మన్సూర్, రూపేష్, శ్రీశైలం, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి, గ్రామస్తులు, మహిళలు తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


నవతెలంగాణ-కోడేరు



పెండింగ్ వేతనాలను చెల్లించాలని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రవణ్ కుమార్‌కు గ్రామపంచాయతీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా చెల్లించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల ఇబ్బందులను గుర్తించి నెల నెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తే సౌకర్యంగా ఉంటుందని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిబ్బంది సాయిబాబా, మహేష్ తదితరులున్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని పెద్దకారు పాముల గ్రామంలోని చైతన్య విద్యా నిలయం పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయపాల్ తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించి అందరినీ అలరించారని తెలిపారు. డీఈఓగా నిహారిక, ఎంఈఓగా మురారి, ప్రధానోపాధ్యాయులుగా తేజ, శ్రీవాణిలు పరిపాలన అధికారులుగా విధులు నిర్వహించారని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం జైపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొంది పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఏకం కావాలి

- రాష్ట్ర బీసీ నాయకుడు వట్టి జానయ్య యాదవ్

నవతెలంగాణ-బిజినేపల్లి

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఏకం కావాలని రాష్ట్ర బీసీ నాయకుడు వట్టి జానయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజేఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన బీసీ చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీవాదంతో ఎంతో మంది పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో బీసీవాదం బలంగా వినిపిస్తున్న తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుంచి సస్పెండ్ చేసి వారి, ఉద్దేశ్యాని చెప్పకనే చెప్పారని ఎద్దేవ చేశారు. పార్టీలు ఏవైనా, జెండా, ఏజెండాలు ఏమీ ఉన్న బీసీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే బీసీవాదంతో ఏకమై మనకు మనమే రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. జనాభాలో తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణ నాయకులను రిజర్వేషన్లు ఇవ్వమని అడగడం కాదని, రాజ్యాధికారం చేపట్టి చట్టసభల్లో చట్టాలు చేసి వారి జనాభాకు సరిపడా రిజర్వేషన్లు మనం చేయాల్సిన రోజు రావాలన్నారు. అనంతరం బీసీ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ పార్టీలు ఏవైనా నాయకుడిగా బీసీలు ఉండేలా ఎదగాలన్నారు. చట్ట సభల్లో బీసీ నాయకులకు అవకాశాలు దక్కాలంటే బీసీలంతా మద్దతు ఇచ్చి ప్రొత్సహించాలన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లోనే



కాకుండా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సైతం బీసీల ప్రాతినిధ్యం పెరిగేలా బీసీలు చైతన్యంగా పనిచేయాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. జనరల్ స్థానాల్లో బీసీలను పోటీలో నిలిపి గెలుపుకోసం కృషి చేయాలన్నారు.

విద్య, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పొందేందుకు ప్రభుత్వాలపై పోరాటం చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీసీ కమిటీలు వేసి బీసీల్లో చైతన్యం నింపిన దాసరి వెంకటస్వామి, అంతటి రాజేందర్ గౌడ్, ఊర్కొండ రఘుబాబు, సత్యశీలసాగర్, భగవంత్ గౌడ్, తుమ్మల అల్లోజీ, రామన్న, చిన్న య్య సాగర్, దేశెట్టి రాజేష్ సాగర్లను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు సూర్యరావు, విజయ్ కుమార్, శ్రీనివాస్ సాగర్, గంగాధర్, మాజీ సర్పంచులు అవంతి శంకర్, అశోక్, అతినారపు బాలలక్ష్మయ్య, రేమద్దుల రమేష్, నరేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శివ, ఆదినారాయణ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టులు ప్రధానం

నవతెలంగాణ-వంగూరు



మండలంలోని టీటీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలలో కరాటేలో ప్రతిభ కనబరిచిన వారికి బెల్టులు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందని శివ మాస్టర్ తెలిపారు. ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కాంపిటీషన్ నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కరాటే నేర్చుకోవడంతో ఆత్మస్థైర్యం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ బెల్టులను ప్రిన్సిపాల్ అశ్విని చేతుల మీదుగా అందజేశారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్

నవతెలంగాణ-అచ్చంపేట



జిల్లాలో నేటి నుంచి జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పరీక్ష కేంద్రానికి ఒక డాక్టర్‌ను నియమించాలని, చల్లని తాగునీరు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్ కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో సయ్యద్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు శ్రద్ధతో ధైర్యంగా పరీక్షలు రాయాలని పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ తరపున ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అచ్చంపేట మండల, డివిజన్ కమిటీల సభ్యులు శివ, ప్రవీణ్, రాజు, అంజి, సుల్తాన్, విజయ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలోని ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా విద్యాధికారి పరీక్ష కేంద్రాలలో అన్ని రకాలైన మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన ఆలోచనలతో పరీక్షలు రాయాలని పలు సూచనలు చేశారు.

నర్సరీలలో నాణ్యమైన విత్తనాలు నాటాలి..

- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
- ఎంపీడీవో కృష్ణయ్య



ఊరుకొండ : గ్రామాల్లోని నర్సరీలలో నాణ్యమైన విత్తనాలు నాటడం వల్ల మొలకలు పూర్తిస్థాయిలో వస్తాయని.. విద్యార్థినీ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఊరుకొండ మండలం బాల్యలోక్య తాండా, జగబోయినపల్లి గ్రామాల నర్సరీలను సందర్శించి.. నాణ్యమైన విత్తనాలు నాటతేనే మొలకలు వచ్చే అవకాశం ఉంటుందని, లక్ష్యానికి అనుగుణంగా నర్సరీల నిర్వహణ చేపట్టవలెనని ఎంపీడీవో సూచించారు. బాల్యలోక్య తాండాలో డ్రైనేజీ పూడికతీత చేపట్టవలెనని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు ఇచ్చిన లిస్టు ప్రకారం ఇంటింటికి తిరిగి వెరిఫికేషన్ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జగబోయినపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థుల హాజరు, వారికి బోధిస్తున్న విధానం, అందించే భోజనం వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించుటకు ప్రధానోపాధ్యాయునికి, అంగన్వాడీ టీచర్ కు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీఓ నరసింహ, పంచాయతీ కార్యదర్శులు మహేష్, హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ యూసెఫ్ కుమార్తె రేష్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలిసిన సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ యువనాయకులు శివ రాజేశ్వరరావు మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలియపరిచాగా వెంటనే స్పందించి ఖర్చుల కోసం రూ.12 వేలు బాధిత కుటుంబానికి అందజేయాలని తెలపగా ఆయన ఆదేశాల మేరకు మంగళవారం గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నారాయణరావు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, కుందేళ్ళ నగేష్, జి.నర్సయ్య, వడ్డే సత్యం, బోయ రాజు, కాసిం, రమణ, ఎస్.ఆంజనేయులు, సాకలి అంజనేయులున్నారు.

మాజీ ఎంపీటీసీకి శుభాకాంక్షలు



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకుడు దండు నరసింహ పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అలాగే ఆయన కుమారుడైన సిద్ధుకు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పగిడాల నాగబాబు, కాకం అశోక్, మరికల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు కొల్లే ఈశ్వర్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

పరీక్ష కేంద్రాల వద్ద..
163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలో ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి 22వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో16 పరీక్షా కేంద్రాలలో 8,791 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌లో పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్ల వంటివి తీసుకు వెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనంలో ..
విద్యార్థులకు పురుగుల అన్నం

• పీడీఎస్‌యూ నాయకుల ధర్నా



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పురుగుల అన్నమే దిక్కని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుంటే పురుగులు రావడంతో విద్యార్థులు ఎవరూ కూడా భోజనం చేయక పోవడంతో సమాచారం అందుకున్న పీడీఎస్‌యూ నాయకులు అక్కడికి చేరుకొని విద్యార్థులతో పాఠశాలఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ ఇది మొదటిసారి కాదని చాలాసార్లు విద్యార్థులకు నాణ్యతలేని భోజనం పెట్టడం తో వంట ఏజెన్సీ వారు అనేకసార్లు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని చెప్పిన వాళ్లని మార్చుకోకుండా, మెనూ కూడా పాటించని పరిస్థితి నెలకొందన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులను అదే భోజనం తినాలని ఒత్తిడి తేవడం జరిగిందని, విద్యార్థులు పురుగులు ఉన్నాయని చెప్తే రోజు వచ్చి బియ్యంలో పురుగులను ఏరి బియ్యం ఇవ్వండి విద్యార్థులకు వంట ఏజెన్సీవారు అనడం ఎంతవరకు కరెక్టు అని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడంతో100 మంది విద్యార్థులు భోజనం చేయకపోవడంతో మళ్లీ వాళ్లకు భోజనం వండి పెట్టారు. జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ , మధ్యాహ్నం భోజనం జిల్లా విటమిన్స్ ఏజెన్సీ యాదయ్య అక్కడికి చేరుకొని వంట ఏజెన్సీ వర్కర్లకు రోజు విద్యార్థు లకు నాణ్యమైన భోజనం పెట్టాలని, మెనూ పాటించాలని సూచించారు. ఇకపై ఇలాంటి సంఘ టనలను పునరుద్ధం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉన్న గర్ల్స్ హై స్కూల్లో మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేకుండా మళ్లీమళ్లీ రిపీట్ కావడం అనేది సరైనది కాదని, జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కూడా సీరియస్‌గా ఉండాలని, మళ్లీ పునరావృతమైతే పీడీఎస్‌యూ విద్యార్థి సంఘ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు సాగర్, విష్ణు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..
విజయోత్సవ సంబురాలు



నవ తెలంగాణ - నారాయణపేట

నల్గొండ, వరంగల్, ఖమ్మం పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయాన్ని సాధించిన రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఘన విజయం పట్ల నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ మండ లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , రాష్ట్ర , జిల్లా, మండల కార్యవర్గ సభ్యుల సమక్షంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ జిత్తులను చిత్తులు చేస్తూ ఉపాధ్యాయ వర్గ మండలాలను అందుకొని అఖండ విజయాన్ని సాధించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి జిల్లా శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ తను రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నన్నాళ్లు అన్ని జిల్లాల బాధ్యులతో మమేకమై తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు దగ్గరుండి ఉపాధ్యాయ లోకానికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మున్ముందు మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో సంఘ బలోపేతానికి పటిష్టమైన ప్రణాళిక ను అవలంబించి తన ఎమ్మెల్సీ పదవీకాలంలో ఎన్నో అద్భుత విజయాలను అందిస్తారని సంఘానికి మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి , గౌరవాధ్యక్షులు తిరుపతి, మాజీ జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి, రాష్ట్ర మహిళా సహా అధ్యక్షులు సబ సుల్తాన, నారాయణ పేట, దామరగిద్ద, ఉట్కూర్, మద్దూర్, మరికల్, మాగనూర్, కృష్ణ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు ఎం.రఘువీర్, సత్య నారాయణ రెడ్డి,రమేష్ గోవర్ధన్ నర్సింహా రెడ్డి భాస్కర్, నవీన్, బలరాం, తిమ్మన్న శేఖర్ అజయ్, జిల్లా బాధ్యులు అనిల్ కుమార్, ప్రకాష్ , డీఎస్ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

సమయానికి బస్సులను నడిపించాలని..
ఆర్టీసీ డిపో ఇన్‌చార్జీ సీఐకి వినతి



నవతెలంగాణ - నారాయణపేట

ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యార్థులకు సమయానికి ఆర్టీసీ బస్సులను నడిపించాలని జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఇన్‌చార్జ్ సీఐ అలివేలుకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు సాగర్, మహిపాల్, రాజు, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో కమిషనర్ భోగేశ్వర్ అధ్యక్షతన ఎల్ఆర్ఎస్ ఫీజు లో 25శాతం రాయితీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమిషనర్, టీపీఓ సమన్వయం చేసుకుని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సదస్సులో పలువురు రియల్ వ్యాపారులు తమ తమ సందేహాలను ప్రస్తావించారు. వారి సందేహాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ నివృత్తి చేశారు. ఈ సదస్సుకు టౌన్ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఎల్టీపీ లు, డాక్యుమెంట్ రైటర్లు, ప్లాటు యజమానులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను, కాల్ సెంటర్ ను పరిశీలించారు.

సొంతింటి కల నెరవేరేదెప్పుడో..?

• ఇందిరమ్మ ఇండ్ల కోసం
• ఆశగా ఎదురుచూస్తున్న పేదప్రజలు
• గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అర్హులైన నిరుపేదల కల నెరవేస్తామని వాటికోసం అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నియోజవర్గానికి రూ.3500 ఇల్లు మంజూరు చేశామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై మండల ప్రజలు సంసిద్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎప్పుడు ఇందిరమ్మ ఇల్లు తమకు మంజూ రతాయో సొంతింటి కల ఎప్పుడు నెరవేస్తుందో అని మండలంలోని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరోపక్క గతంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు ఎంపిక గ్రామాలలో కమిటీల ద్వారా లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగింది గ్రామా లలో గ్రామ సభలు ఏర్పాటు చేసి అర్హులైన వారి జాబితాను సభలో ప్రత్యేక అధికా రులు చదివి వినిపించారు. ఇంద్రమ్మ ఇండ్ల మంజూరుకు మార్గం సుగమైందని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతాయని ఆశతో ప్రజలు ఎదురు చూశారు . ఇప్పటివరకు గ్రామాల వారీగా ఎవరెవరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయో తెలియక మండల ప్రజలు సతమతమవుతున్నారు అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పై సరైన సమాచారం ఇవ్వటం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అయినా తమ సొంత ఇల్లు కల ఇప్పటికైనా నెరవేరుతుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇతరులకు ఐదు లక్షలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది . ప్రకటించిన విధంగానే విడతలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని అర్హులైన ప్రజలు అపోహలకు గురి కాకూడదని అధికారులు పాలకులు అంటున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఎప్పుడు చేస్తారో.. ఎప్పుడు ఇందిరమ్మ ఇల్లు వస్తాయోనని మండలపజలు ఎదురుచూస్తున్నారు.

గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక..

పేద మధ్య తరగతి కుటుంబాల సొంత ఇల్లు కలలు నెరవేర్చినందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు చేస్తామన్న హమీ మేరకు మంజూరుకు శ్రీకారం చుట్టింది. నియోజకవర్గానికి 3500 ఇల్లు చొప్పున విడుతల వారీగా లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ఇందిరమ్మ కమిటీ వేసి గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేస్తారని సూచించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకే గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక గ్రామసభలు నిర్వహించారు. అయితే ఇప్పటివరకు మండలంలోని కొల్లూర్ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాను విడుదల చేశారు. మిగతా 22 గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు జాబితా విడుదల చేయకపోవడంతో ప్రజలు ఎప్పుడు ఇందిరమ్మ ఇండ్ల జాబితా విడుదల చేస్తారోనని పేద మధ్యతరగతి ప్రజలు ఎదురు చూస్తున్నారు . మండలంలోని కొల్లూర్ గ్రామంలో దాదాపు 44 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు సమాచారం . ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ముగ్గులు వేసి ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభం కాలేదని సమాచారం



ఆశగా ఎదురుచూపులు...

ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతాయని ఎంతో ఆశగా మండ లంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఎదురు చూస్తున్నారు. గత దాదాపు పది సంవత్సరాల నుంచి తమకు ఇల్లు మంజూరు కాకపోవటంతో చాలీచాలని ఇళ్లలో తమ జీవితాలను గడుపుకునే పరిస్థితి. పేద, మధ్య తరగతుల ప్రజలు వాపో తున్నారు. మండలంలోని చిన్నపొర్ల గ్రామానికి చెందిన నర్వ బలే పీర్ పెద్ద మహిబ్ బీ . చిన్నమ హిబ్ బీ సొంత ఇల్లు లేని కారణంగా గతంలో తెలిసిన వారి ఇంట్లో జీవితం గడిపారు. ప్రస్తుతం దాదాపు మూడు నాలుగు సంవత్సరాల నుంచి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనంలో ఉండి జీవితం గడుపుతున్నారు. తమకు సొంత ఇల్లు లేకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరోపక్క మండలంలో సొంత ఇల్లు లేని వారు ఉన్న ఇల్లు విశాలంగా లేని కారణంగా వందలాది మంది అద్దె ఇంట్లో జీవనం కొనసాగిస్తున్నారు. మండలంలో చాలా గ్రామాలలో ఇలాంటి పరిస్థితులు దర్శనమిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

రాయల సుభాష్ చంద్రబోస్ ..
(రవన్న) వర్ధంతి సభను విజయవంతం చేయండి

• సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని టీయూసీఐ కార్యాలయంలో మంగళవారం రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ , సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎ. సలీం , టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ , ఏఐ యూకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతులు మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా ఆ తరువాత న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని అన్నారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నారన్నారు. ఖమ్మం, వరంగల్, పశ్చిమ గోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించారని అన్నారు. పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటనా దళాల రక్షణకూ, వాటిని నిలబెట్టుటకూ, శతృదాడులను ఎదుర్కొని దళాలనూ, ఉద్యమాన్ని నిలబెట్టడానికీ తన జీవితాన్నంతా రంగరించి కృషి చేశారన్నారు. మైదాన ప్రాంత ఉద్యమ అండ దండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్ర కృషి చేశారన్నారు. 1969లో డిగ్రీని వదిలివేసి, ఎస్.ఎఫ్. లో కా? బత్తుల వెంకటేశ్వరరావుతో పనిచేస్తూ, ఆ తరువాత 1970-72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్లారని, 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే, పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కు గురై అమరుడయ్యాడని అన్నారు. పార్టీలో 1980 నుంచి కా? డీవీకే, వి.వి. గారల నాయకత్వంలో అతివాద, అవకాశవాద పంథాకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగింది. సరైన అధ్యక్షత ప్రజాపంథా కోసం, విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం, ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచింది. ఈ అంతర్గత పోరాటంలో కా? రవన్న దృఢంగా నిలబడ్డాడు. ఈ క్రమంలోనే 1984లో సి.పి., వీరిని రివిజనిస్టులని నిందించి, వేధించినా, తాము విశ్వసించిన ప్రజాపంథాను అమలు చేసి, చీలికను సైతం ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే గాకుండా, ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ, సైద్ధాంతిక, నిర్మాణ గుర్తింపును తెచ్చారన్నారు.13 సంవత్సరాల సమీక్షలో, 20 సంవత్సరాల సమీక్షలో, జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని, విలువైన పాఠాలతో ప్రజాపంథాను పట్టాలెక్కించే యత్నం చేశారన్నారు. నేడు దేశంలో మనువాద, మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో, మన శ్రామిక, కష్టజీవుల, ప్రజల సమైక్య, బలమైన ఉద్యమ నిర్మాణాలే రవన్న లాంటి వారి ఆశయాల సాధనకు సరైన, నిజమైన దారి, ఫాసిజాన్ని ఓడించడానికి ఏకైక మార్గం అన్నారు.

ప్రపంచీకరణపై సెమినార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కళాశాల తెలుగు విభాగం, ఆర్థికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక, అధ్యక్షులు ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి అధ్యక్షతన కళాశాల సెమినార్ హాల్ లో విస్తృత ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. షేక్ ఖలందర్ బాషా మాట్లాడుతూ ప్రపం చీకరణ - సామాజిక ఆర్థిక విలువలు అనే అంశంపై ఆచార్య జంగా మనోహర్ రావు మాట్లాడుతూ 1990 నుంచి దేశంలో పెను ఆర్థిక మార్పులకు కార ణమైన "సరళీకరణ ఆర్థిక విధానాల దగ్గరి నుంచి నేటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకునే నిర్ణయాల వలన మారుతున్న ఆర్థిక పరిస్థితులను, సామాజిక విలువలను, ప్రపంచదేశాల ప్రభావాన్ని విదార్థులకు వివరంగా తెలియజేసి ప్రపంచీకరణపై అవగాహన కల్పించారు. మొల్ల రామాయణం - కవితా మాధుర్యం" అనే అంశం పై ఆచార్య అయినవోలు ఉషాదేవి మాట్లాడుతూ రామాయణ ప్రాశస్త్యమును తెలియజేయడమే గాకుండా మొల్ల జీవిత విశేషాలను, రామాయణంలోని కవితా మాధుర్యాన్ని పద్యాల ద్వారా విద్యార్థులకు తెలిపారు. తెలుగులో రామాయణమును రాసిన మొట్టమొదటి కవయిత్రీ' మొల్ల అని, కంద పద్యములు రాయుటలో ఆమె కు ఆమె సాటియని తెలిపారు. డా. మంగళగిరి శ్రీని వాసులు, సహాయ ఆచార్యులు పీ.జీ. సెంటర్, గద్వాల వ్యవహరించగా, విశిష్ట అతిథులుగా డా. చవ్వావెంకటరెడ్డి. పీ.జీ.సెంటర్, గద్వాల ప్రిన్సి పాల్ హరి నాగభూషణ, పీ.తిరుపతయ్య, అధ్యా పకులు ఎస్.శంకర్, వెంకటేశ్వర్లు, డీ. రాములు, పద్మ సహాయ ఆచార్యులు నాగరాజు, రఫీక్, కార్యాలయ అధికారి రమేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

• ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సన్న



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామంలో బీసీ కాలనిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుడు సుందరాజ్ పదవీ విరమణ కార్యక్రమానికి మల్దకల్ ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సన్న, గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ పాల్గొని పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు సుందరాజ్‌ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మల్దకల్ మండల ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సన్న మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయున్ని వృత్తి గౌరవమైనదని, ఉపాధ్యాయ వృత్తి డాక్టర్, ఇంజినీర్,కలెక్టర్ నుంచి మొదలు బడిలో అక్షరాలను నేర్పి అన్ని రంగాలలో అందళమెక్కించిన గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. సమాజంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను తమ జీవితాల్లో బాగుపర్చుకునేందుకు గొప్ప దిక్సూచి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. విద్యార్థులు వారి తల్లి తండ్రుల కష్టాలను అర్థం చేసుకొని మంచిగా చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని, అప్పుడే ఉపాధ్యాయులు బోధించిన పాఠాలకు విలువనిచ్చిన విద్యార్థులమవుతామని అన్నారు.

ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలోని బాహర్ పేట వీధిలో వెలిసిన ఎల్లమ్మ దేవత ఉత్సవాలను మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. బాహర్ పేట వీధి ప్రజలు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం గ్రామ దేవత ఎల్లమ్మకు కోళ్లు, బోనాలతో నైవేద్యం సమర్పించి తమతమ మొక్కు బడులను చెల్లించుకున్నారు. తమను కుటుంబ సభ్యులను అందర్నీ చల్లగా చూడాలని ఎల్లమ్మ తల్లిని భక్తులు వేడుకున్నారు.



ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - మక్తల్

మండలంలోని మంథన్‌గోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కలెక్టర్‌గా వరలక్ష్మి, డీ ఈ ఓ గా విష్ణు, డిప్యూటీ డీ ఈ ఓ నవీన్, ఎంఈ ఓ గా, విశ్వతేజ ,పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్‌గా అనిల్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహ రిం చారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వాములైన విద్యార్థిని విద్యార్థులంతా, తమ అభిప్రాయాలను ప్రకటించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థి మమతకు మొదటి బహుమతి, ,శ్రావణి,అక్షయలు ద్వితీయ స్థానంలో నిలిచారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమీరుద్దీన్. ఉపాధ్యాయ బృందం, ఏ ఏ పీసీ చైర్మన్ స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్



తమ భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదగాలని జోగినీ నిర్మూలన జిల్లా కన్వీనర్ హాజమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. అంతకు ముందు వెంకట్రాములు హాజరై ఏ వృత్తినైనా ఉపాధ్యాయులే తయారు చేస్తారని, అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని పేర్కొన్నారు. ఈ పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా ప్రణీత ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కే. కృష్ణవేణి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు తిప్పన్న, ఉపాధ్యాయులు బన్నేష్, సీ. అరుణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐకి ఘన సన్మానం



నవతెలంగాణ - క్రిష్ణా

పదవి విరమణ పొందిన ఏఎస్ఐని కాంగ్రెస్ నాయకులు మంగళవారం మక్తల్‌లో ఘనంగా సత్కరించారు. మండల కేంద్రంలో సుదీర్ఘ కాలాల వరకు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఏఎస్ఐ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న కథలప్ప దంపతులను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్ , కాంగ్రెస్ సీనియర్ యువజన నాయకుడు పల్లె సురేష్ , కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా తమ విరమణ జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ..
జయప్రదం చేయాలి

నవతెలంగాణ- అలంపూర్

మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాని జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల హక్కులను రక్షించేందుకు, లింగ వివక్షను నిర్మూలించేందుకు ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు, మార్చి 8న మనువాద వ్యతిరేకంగా కార్యా చరణ రూపొందించనున్నట్లు తెలిపారు. స్వతంత్ర ఉద్యమంలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు వర్ధంతిని మార్చి 23న మండల కేంద్రాల్లో, గ్రామాలలో నిర్వహించి, యు వతకు వారి త్యాగాల గురించి తెలియజేయాలని పిలుపునిచ్చారు.

నీట్ యూజీ -2025 నిర్వాహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజీ -2025 నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలోని ఎస్.ఆర్. విద్యానికేతన్ (గద్వాల్),సరస్వతి స్కూల్ (ఎర్రవల్లి) పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గదుల వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, సీసీ టీవీ నిఘా, వెంటిలేషన్ తదితర అంశాలను పరిశీలించారు.పాఠశాల యాజమాన్యానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ యూజీ-2025 (మే 4, 2025) నిర్వహణకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలను విధిగా పాటించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తగినంత సీటింగ్ సామర్థ్యం ఉండేలా చూడాలని, సీసీ టీవీ పర్యవేక్షణ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు, పరిశుభ్రత, టాయిలెట్ వసతులు పూర్తిస్థా యిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థు లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, పరీక్షా కేంద్రాల వద్ద శుభ్రత,ప్రశాంత వాతా వరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్ ఘని, కోఆర్డినేటర్ వెంకటేష్, ప్రిన్సిపాల్స్ రాములు, నందిని, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలు

- ఎస్పీ టీ శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

బుధవారం నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ టీ. శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలలో 8,341 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బీ.ఎన్.ఎస్.ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మధ్యాహ్నం వరకు మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుంచి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని పేర్కొన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఉదయం 09:00 గంటల నుంచి 12:00 గంటల వరకు జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌లో పొందుపరిచిన విధంగా పరీక్ష సమయానికి గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసులకు సహకరించాలని కోరారు.

పగడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- చీఫ్ సూపర్డెంట్ గోవర్ధన్ శెట్టి



నవతెలంగాణ - మల్దకల్

పగడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలని చీఫ్ సూపర్డెంట్ గోవర్ధన్ శెట్టి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధ వారం నుంచి ఇంటర్ పరీక్షలు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీ క్షలు ప్రారంభ మవుతున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ గోవర్ధన్ శెట్టి , డిపార్టెంటల్ అధికారి శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వేసవికాలం కనుక తాగు నీరు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు . విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతాయని, విద్యార్థులు అరగ ంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకుని ఎలాంటి ఒత్తిడీ లేకుండా పరీక్షలు రాయాలన్నారు .ఈ సందర్భంగా తెలుగు ,హిందీ పరీక్ష జరుగుతున్నట్లు దీనికి గాను 94 మంది విద్యార్థులు కేటాయిం చినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం చుట్టూ పక్కల 144 సెక్షన్ ఉన్నట్లు తెలిపారు. ఇన్విజిలేటర్ లకు తగిన సూచనలు చేసినట్లు వారు తెలిపారు.

పరీక్షలు ధైర్యంగా రాయండి

- డాక్టర్ ప్రేమ్ కుమార్



నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల జిల్లాలో బుధవారం నుంచి జరిగే ఇంటర్ మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం పరీక్షలను ఆత్మ విశ్వాసంతో రాసి మంచి మార్కులు సాధించాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి భయం లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధి ంచాలని విద్యార్థులకు సూచించారు.. ప్రతి సబ్జెక్టు నిశితంగా పరిలించి చదివి, గుర్తుం చుకొని పరీక్షలలో మెరుగైన ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు. కఠినమైన సబ్జెక్ట్ నోట్స్ ప్రిపేర్ చేసుకొని, ప్రాక్టీస్ చేయడం వల్ల బాగా గుర్తుంటుందని అభిప్రాయపడ్డారు. అలాగే ఏదైనా సబ్జెక్ట్ మంచి ఫలితం రానప్పుడు నిరాశ, నిస్పృహలు కు లోనూ కాకుండా.. మళ్లీ ప్రయత్నించాలని, ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలని ఆకాంక్షించారు.

బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వినతి



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని మండల కేంద్రంలో రంగారెడ్డి పెట్రోల్ బంక్ దగ్గర గట్టు రోడ్డుకి వెళ్లే చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్ర హం ఏర్పాటుకు స్థలం కేటా యించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనే యులు మంగళ వారం ఎంపీ డీవో కార్యాలయం సిబ్బంది తహసీల్దార్‌కి, ఎంపీడీఓకి, ధరూర్ సబ్ ఇన్స్పెక్టర్‌లకు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చిన్నపాడు దండోరా ఆంజనే యులు, మార్లబీడు దేవ దాస్, మారెన్న సవరన్న, అశ్వరోధం ధరూర్ తిమ్మప్ప, సత్యన్నా, సంజీవులు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- పరీక్షలు రాయనున్న 8,341 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 14 పరీక్షా కేంద్రాలు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం నుంచి 25వ తేదీ వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఇన్విజిలేటర్స్‌ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా 14పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన 8,341 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. గంట ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయరాజ్ తెలిపారు.

సుందరీకరణకు చర్యలు చేపట్టండి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల్ కోట, లింగంబావి స్టెప్‌వెల్‌ను పునరుద్ధరించి, సుందరీకరణకు తగు చర్యలు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గద్వాల్ కోట, లింగంబావి స్టెప్‌వెల్ ను అదనపు కలెక్టర్ లక్ష్మీ నారా యణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక కట్టడాలను పునరుద్ధరించి భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గద్వాల్ కోటను పర్యాటక ఆకర్షణీయంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన మర మ్మతులు, శుభ్రత చర్యలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గద్వాల్ కోట, లింగమ్ బాయి స్టెప్‌వెల్ పునరుద్ధరణ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక, (డీపీఆర్) తయా రు చేయాలని ఆర్కిటెక్ట్‌ను ఆదేశించారు. కట్టడాన్ని స్థిరంగా నిలిపేందుకు సరైన నిర్మాణ ప్రణాళికలు రూపొం దించాలని సూచించారు. లింగం బావి స్టెప్‌వెల్ పునరు ద్ధరణలో భాగంగా ప్రదేశం ఆకర్షణీయంగా మారేం దుకు ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాలని సూచించారు. రైలింగ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రతను పెంచాలని, అలాగే రోజువారీ శుభ్రత, నీటి పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్యలు పురాతన నీటి నిల్వ వ్యవస్థను రక్షించడంతో పాటు,శుభ్రతను పెంచి మంచి పర్యావరణాన్ని అందిస్తాయని అన్నారు.ఈ పునరుద్ధరణ పనులు ప్రాంతీయ వారసత్వ సంరక్షణ,నీటి వనరుల మెరు గుదల, పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆర్కిటెక్ శ్రీలేఖ,వర్డ్ ఆఫీసర్స్ ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్లాట్ల క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

ప్లాట్ల క్రమబద్ధీకరణకు మార్చి 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకునే వారికి ప్రభుత్వం 25 శాతం రిబేటు సౌకర్యాన్ని వర్తింపజేస్తోందని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ వెల్లడించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులకు, ఎల్‌టీపీలతో, డాక్యుమెంట్ రైటర్లతో, లేఅవుట్ డెవలపెరిలీతో ప్లాట్ల క్రమబద్ధీకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నాన్ లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు 25 శాతం రిబేటు సదుపాయం కల్పించినందున, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 2020 ఆగస్టు 26వ తేదీ లోపు దాఖలైన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులకు మాత్రమే ఇదివరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఆగస్టు, 2020 కంటే ముందు డెవలపర్లు లేఔట్ చేసి అందులో కనీసం పది ప్లాట్లు అమ్మినట్లయితే అట్టి లేఔట్లలో కూడా దరఖాస్తు చేసుకుంటే అన్నింటిని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మార్చి 31 లోపు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ క్రింద 46 వేల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ఇందులో 162 మంది మాత్రమే ఫీస్ కట్టడం జరిగిందన్నారు. మిగతావారు కూడా క్రమబద్ధీకరణ కొరకు డబ్బులు కట్టే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని డాక్యుమెంట్ రైటర్లకు సూచించారు. డబ్బులు చెల్లించిన వారికి వారం రోజులలో రిజిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే డబ్బులతో లేఅవుట్లకు రోడ్లు విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. నాన్ లే-అవుట్ ప్లాట్లు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎల్‌టీపీలకు, లేఅవుట్ డెవలపర్లకు, డాక్యుమెంట్ రైటర్లకు ఉన్న మన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డీపీఓ నాగేంద్రం, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, ఎల్‌టీపీలు, సబ్-రిజిస్ట్రార్‌లు, డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో బాల్య వివాహాలను, వేదింపులను అరికట్టేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల రక్షణపై అవగాహన పెంచేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పిల్లల హక్కులు, రక్షణ, బాల్య వివాహాల నివారణ, లైంగిక వేధింపుల నుంచి రక్షణ తదితర అంశాలపై చర్చించారు. పీఓసీఎస్ఓ చట్టం - 2012, బాల్య వివాహాల నిషేధ చట్టం- 2006,జువెనైల్ జస్టిస్ చట్టం - 2016 వంటి చట్టాల ప్రాముఖ్యతను వివరి ంచారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణలో పోలీస్ శాఖ,శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తాయని, అవి తల్లీబిడ్డల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు. పాఠశాలలో బాల్య వివాహాల దుష్ప్ర భావాలు, ఫోక్సో చట్టం, బాలల రక్షణ చట్టాలు గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తల్లి తండ్రులకు తెలియజేయాలన్నారు. విద్యా సంస్థల్లో టీచర్లు, వార్డెన్‌లు, సిబ్బంది పిల్లలపై ఏదైనా వేధింపు లకు పాల్పడకుండా ప్రత్యేకమైన నిఘా పెట్టా లన్నారు. వేధింపులకు గురైన పిల్లల మానసిక పరిస్థి తిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ అందించాలన్నారు. ఎవరైనా బాల్య వివాహం లేదా పిల్లలపై వేధింపులు జరుగుతున్నట్లు గుర్తిస్తే, వెంటనే చైల్డ్ లైన్ - 1098 కు కాల్ చేసి అధికారులకు సమా చారం అందించాలన్నారు.ప్రతి ఒక్కరూ పిల్లల హక్కుల పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలని, చిన్నారుల భవిష్యత్తు కోసం సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డీఎస్పీ మొగలయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ డేవిడ్ రాజు, డీసీపీఓ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల హరిజన్ చెర్రీ పాఠశాలల విద్యార్థులు మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యా ర్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఎంఈ ఓగా , ఉపాధ్యాయులుగా పాఠశాలకు రావడం పలు వురిని ఆకట్టుకుంది. ఎంఈఓగా నిఖిల్ తేజ, హెచ్ఎంగా మెర్సిన్, ఉపాధ్యాయులుగా శృతి శారద, రాజు, వరుణ్ సంతోష్, పలువురు విద్యార్థులు ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు.ప్రధానోపా ధ్యాయురాలు జ్యోత్స్న మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవి తంలో కుడా ఉన్నత చదువులు అభ్యసించి, ఉన్నతస్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

అంగన్వాడీల హౌస్ అరెస్ట్ అప్రజాస్వామికం

- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమే లమ్మ



నవతెలంగాణ- అలంపూర్

ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్లతో ప్రజా దర్బార్లో వినతి పత్రం ఇవ్వడానికి వెళుతున్న టీచర్స్ హెల్పేరను హౌస్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమే లమ్మ అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రజా దర్బారుకు వెళ్ళనున్న అంగన్‌వాడీ వర్కర్లను అలంపూర్ మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడీలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మినీ టీచర్స్‌ను మెయిన్ టీచర్స్‌గా గుర్తించి సంవత్సరం గడిచిన వారికి మినీ టీచర్ల వేతనం ఇస్తున్నారని అన్నారు. తక్షణం ప్రభుత్వం మెయిన్ టీచర్లకు ఇచ్చే వేతనాలు ఇవ్వాలని, గత ఐదు ఆరు సంవత్సరాల నుండి టీచర్ ఆయ పోస్టు ఖాళీగా ఉన్నాయని, అంగన్‌వాడీలపై నిర్బంధ కాండను ఆపాలని అన్నారు.



రిసెప్షన్ వేడుకల్లో .. గద్వాల ఎమ్మెల్యే

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో నిర్వహించిన రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ . నాయకులు రామకృష్ణ రెడ్డి, రాజప్ప గౌడ్ , వెంకటన్న గౌడ్, ఆలీ సురే ష్, సంతోష్ రాజు గౌడ్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్కా కొమరయ్య ఎన్నిక పట్ల హర్షం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఫలితాలలో విద్యావేత్త, జాతీయ భావాలను, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తూ గుణాత్మక విద్యను అందిస్తున్న విద్యాసంస్థల అధినేత, భారతీయ జనతా పార్టీ బలపరిచిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ అభ్యర్థి మల్కా కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతోనే అఖండ విజయాన్ని సాధించిన శుభసందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హర్షం వ్యక్తం చేశారు. మల్కా కోమరయ్య కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మండలిలో గళమెత్తి ప్రశ్నించడానికి, చర్చించడానికి ఏ.వీ.ఎన్ రెడ్డి కి మరో గొంతుక తోడైందని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పీ.మనోహర్ రెడ్డి, ఐ.శ్రీధర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ సభ్యులు వి.నరేష్ జిల్లా బాధ్యులు మల్లికార్జున్, ప్రవీణ్, నాగరాజు,రత్నాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గద్వాల మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ.మహేందర్ మురళీధర్ రెడ్డి, భాను ప్రకాష్ సమరసింహారెడ్డి,రవి రాధాకృష్ణారెడ్డి, కృష్ణ కుమార్, తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ - గట్టు

గట్టు మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామంలో మంగళవారం ఎంపీయూపీఎస్‌లో స్వయం పరిపాల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గధులలో తోటి విద్యార్థులకు బోధించారు జిల్లా కలెక్టర్‌గా లోకేశ్వరి, డీఈఓ గా సుశ్మిత , ఎంఈఓగా ఈశ్వర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఈరన్నలు తమ విధులను సమర్థంగా నిర్వహించారు. కొందరు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులుగా వ్యవహరించి ప్రతిభ చాటుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మొదటి బహుమతి ఊరుకుందమ్మ, రెండవ బహుమతి స్వప్న, మూడో బహుమతి శైలజలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలన్న, బాలరాజు, రాములు, కవిత, నర్సింలు, మ హేశ్వరి, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్‌కు పరామర్శ



నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రానికి చెందిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకుని డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన విషయం తెలుసు కున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, ధైర్యంగా ఉండాలి అన్నారు. ఎమ్మెల్యే వెంట సింగల్ విండో ఛైర్మన్ వెంకటేష్, మాజీ జెడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబురామన్‌గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రామకృష్ణ రెడ్డి, రాజప్ప గౌడ్ సంతోష్, కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణపై శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదో తరగతి పరీక్షలు నిర్వహణపై బాల భవన్ నందు చీఫ్ సూపర్డెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ స్టోరేజ్ పాయింట్ కస్టొడియన్స్‌కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్సర్ బుక్ లెట్స్ ఎలా ఉపయోగించాలనే విషయంపై, వారి విధులు, బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాశాఖ అధికారులు, సీనియర్ స్కూల్ అసిస్టెంట్స్ , డీసీఈడీ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఎగ్జామినేషన్ ఛార్జ్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం | మార్చి, 05.2025 | www.navatelangana.com

డోలారోహణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన బోల్లే కవిత పరుశురాం ఆహ్వానం మేరకు వారి కుమారుడు డోలారోహణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ రవికుమార్, మాజీ సర్పంచ్ కృష్ణవేణి రాములు, గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు మడ్డి ఇమామ్ గౌడ్, బై రాముడు, సురేష్,మారోజు నరేంద్రరా చారి,కొల్లే ఈశ్వర్,మడ్డి ,పుట్టా చిన్నయ్య ,కాకం లింగుస్వామి,నక్క స్వామి ,హబీబ్, మారేడు నారాయణ , బుడయ్య, ఎండి ఆజాం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఏర్పాటు..



నవ తెలంగాణ వెల్దండ

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న వెల్దండ మండల ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షునిగా మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కానుగుల వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వెల్దండలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపల్లి సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ఉద్యమకారుల జేఏసీని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా కొమ్ము నాగయ్య , తోటపల్లి వెంకటయ్య, గోరంట్ల వెంకటయ్య ప్రధాన కార్యదర్శి జంగిల్ ప్రసాద్,కోశాధికారి కడారి రవీందర్ యాదవ్, కార్యదర్శులు కొమ్ము శ్రీనివాస్,మాడుగులపద్మ, ప్రచార కార్యదర్శిలు రాము, గజిని శీను సహాయ కార్యదర్శి ఎనుముల శ్రీనివాస్ రెడ్డి, గౌరవ సలహాదారుడు జంగిలి నిరంజన్ , చలిచీమల నిరంజన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.

కాళురామ్ కుటుంబాన్ని పరామర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ నాయక్ సోదరుడు కాళురామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను టాస్క్ సిఓఓ , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మండల పరిధిలోని ఉబ్బలగట్టు తండాలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని, వారి కుటుంబసభ్యులు మనోస్థైర్యంతో ఉండాలని,వారికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పంతు నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, లోకా నాయక్, లక్ష్మణ్ నాయక్, తాగ్ర్యనాయక్, శ్రీను నాయక్, జైరాం నాయక్, దేవిలాల్, మహీపాల్ తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న రాఘవేందర్ రెడ్డి

వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు



నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి భార్యతో గొడవ పడగా గత కొంతకాలంగా భార్య తన పుట్టింటి దగ్గర ఉండి పోగా మంగళవారం మనస్థాపానికి గురైఆత్మహత్యచేసుకుంటున్నానని ఫోన్ ద్వారా తన భార్యకు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని మహేష్ భార్య తన ఆడబిడ్డకు ఫోన్ ద్వారా తెలుపగా హైదరాబాద్లో ఉంటున్న మహేష్ చెల్లెలు 100 కు సమాచారం ఇచ్చారు. జడ్చర్ల పోలీస్ సిబ్బంది డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ సత్యపాల్ ,జనార్దన్ ఇరువురు జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాకర్ గారి ఆదేశాల మేరకు మహేష్ ఫోన్ యొక్క లొకేషన్ కనుక్కొని అతని దగ్గరికి వెళ్లి అతను ఆత్మహత్య చేసుకోకుండా కాపాడారు.

గుండాల రథోత్సవ ఏర్పాట్లు పరిశీలన

• కోనేరు చుట్టు ముల్లకంచ ఏర్పాటు చేయాలని ఎస్సై ఆదేశం



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం తెల్లవారు జామున జరగనున్న పెద్ద రథోత్సవ ఏర్పాట్లను వెల్దండ ఎస్సై కురుమూర్తి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఇటీవల కోనేరులో పడి విద్యార్థి మృతి చెందడంతో కోనేరు చుట్టుపక్కర ప్రాంతాలలో ముళ్లకంచెలలు వేయాలని ఆలయ కమిటీ ఈవో ప్రసాదు కు ఎస్ఐ సూచించారు. దాదాపు 50 మంది పోలీసులతో రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించినట్టు ఎస్సై పేరుకొన్నారు. ప్రధానంగా కోనేరు వద్దకు భక్తులు రాకుండా భక్తులు సహకరించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

ఫైనాన్స్ పేరుతో లాక్కున్న ప్రైవేటు వ్యక్తులపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

నవ తెలంగాణ బిజినేపల్లి

అధికారాన్ని అడ్డుపెట్టుకుని, 4 నెలల క్రితం పేదల జేసీబీ నీ బలవంతంగా లాక్కున్న - మానసికంగా, ఆర్థికంగా హింసిస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బిఎస్పీ నాయకులు పార్టీ డిమాండ్ చేశారు. తాడుర్ మండలం, తాడుర్ గ్రామానికి చెందిన మహాదేవిన్ పేట్ మేరమ్మ. తన జేసీబీనీ బలవంతంగా గుంజుకుని తనను గత 4 నెలల నుండి మానసికంగా, ఆర్థికంగా హింసిస్తున్న బిజీనాపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులైన పవన్ (మలిశెట్టి వెంకటస్వామి కుమారుడు), బత్తిని అమృత్‌రెడ్డి, మలిశెట్టి వెంకటస్వామి, రామకృష్ణ లపై చర్యలు తీసుకోవాలని మంగళవారం సీఐ,డీఎస్పీ,ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇచ్చారు. బిజినేపల్లి మండలఎస్ఐ కలవడం జరిగింది. తాడుర్ మండల కేంద్రంలో నివసించే మేరమ్మ ఇంటి దగ్గరకు 4 నెలల క్రితం 8 మంది వ్యక్తులు వచ్చారు. మీ యొక్క జేసీబీ ఇఎంఐ పెండింగ్ లో ఉన్నాయని పవన్ అనే వ్యక్తి నేను సీజింగ్ ఎజెంట్ అనీ చెప్పుకున్నాడు.నా కొడుకు ఇంటి దగ్గర లేడు, వచ్చాక నా కొడుకుతో ఇఎంఐ చేల్లిస్తానని చేప్పారు.కానీ వినకుండా,బలవంతంగా జేసీబీ నీ గ్రామస్తులు అందరూ చూస్తుండగా లాక్కుని వెళ్లారు. లాక్కుని వెళ్ళే క్రమంలో మేరమ్మ అడ్డుపడిన మహిళా అనీ చూడకుండా, పవన్ అనే వ్యక్తి పక్కక్కు నెట్టేసిండు. అప్పుడు మేరమ్మ తల జేసీబీ రాడ్డుకు తగిలింది. అప్పుడు రక్తం గడ్డకట్టి, నేటికీ ఇబ్బందికర స్థితిలోనే ఉంది. %జీజదీ% వెతుక్కుంటూ మహీంద్రా ,మహీంద్రా ఫైనాన్స్ కి కాల్ చేసి అడగటం జరిగింది. ఐతే వాళ్లు మీ జేసీబీ యార్డ్ కు రాలేదు. సీజ్ చేసిన వాళ్ళనే మీరు అడగండి అనీ మాకు తెలియజేశారు. సీజింగ్ డిపార్ట్మెంట్ పవన్ అనే వ్యక్తికి కాల్ చేస్తే రెస్పాండ్ అవ్వలేదు. జీపీఎస్ ద్వారా జేసీబీ నీ వెతికితే, బిజీనాపల్లి అమ్మ వారి గుడి వెనకాల ఉన్నట్లు చూపించింది. పోలిస్ స్టేషన్ కు పిర్యాదు చేయగా, అప్పుడే పవన్ తో పాటు అమృత్ రెడ్డి, వెంకటస్వామి లు పోలిస్ స్టేషన్‌కు వచ్చారు. నేను ఫైనాన్స్ వాళ్ళతో మాట్లాడుకుంటాను అనీ చెప్తే కూడా వినకుండా 50 వేలు పవన్, మలిశెట్టి వెంకటస్వామి లు డిమాండ్ చేశారు. మేము 50వేలు కట్టలేని పరిస్థితిలో జేసీబీ నీ వాళ్ళకే వదిలేసి వచ్చామన్నారు. తరువాత నేను డబ్బులు తీసుకొని అందాజ 3 నెలలకు ఫైనాన్స్ యార్డ్ దగ్గరికి వెళ్ళాను.అప్పటికి కూడా బండి యార్డ్ దగ్గర లేదు. మళ్ళీ జీపీఎస్ వెతకగా, జీపీఎస్ పని చేయలేదన్నారు. అలా అడిగిన 2 రోజులకు నా సమాచారం నాకు తెలిసింది. వట్టెం రిజర్వాయర్ లో నా జేసీబీ ఉన్నది. ఆపరేటర్, రామకృష్ణ, చుట్టూ ఉన్న వాళ్లకు సంబంధించిన వాళ్ళు నన్ను అడ్డగించి నానా బూతులు తిడుతూ, కొట్టారు. ఇ విధంగా నన్ను 2 సార్లు, నా కుమారుడైన చక్రవర్తినీ ఒక్కసారి కొట్టి నీ అక్రమంగా, అనధికారికంగా ఉంచుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కంప్లయింట్ చేవారు.మహీంద్రా ఫైనాన్స్ సీజింగ్ ఎజెంట్లు కాదు మలిశెట్టి వెంకటస్వామి, బత్తిని అమృత్ రెడ్డి, రామకృష్ణ లకు నా జేసీబీకి ఏం సంబంధం..? అసలు వాళ్ళు నన్ను, నా కుమారున్ని ఎందుకు కొట్టారు..? పవన్, మలిశెట్టి వెంకటస్వామి లు ఎందుకు 50 వేలు అడుగుతారు.ఇదంతా అధికార పార్టీనీ అడ్డం పెట్టుకునీ చేస్తున్న ఆగడాలు, దుర్మార్గాలు కావున ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ కూడా ఈ నాయకులపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని కూడా బాధితులు వాపోతున్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్ మాడేమోని నర్సింలు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మండల అధ్యక్షుడు బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా కార్యకర్తలతో నాయకులతో సమన్వయంతో ఉంటూ సహృదయంతో అందరికీ అండగా ఉంటూ పార్టీని ఐక్యతతో నడిపించే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల మండలం గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు పాఠశాల అంతా పండుగ వాతావరణంలో నిండిపోయింది ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవహరించి వివిధ పాఠ్యాంశాలను బోధించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీఅనంతప్ప మాట్లాడుతూ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం వల్ల ఉపాధ్యాయులు తమ నిజజీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే అంశం పైన ఎలా శ్రద్ధ వహించాలో స్వీయ అనుభవంతో నేర్చుకుంటారని తద్వారా క్రమశిక్షణ అలవాటుతోందని నిర్వహణ సామర్థ్యం పెరుగుతుందని ఆత్మస్థైర్యం అలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ గా సన్నిప్రియ డీఈవోగా అర్చన జడ్పీ చైర్మన్గా రామ్ చరణ్ ఎంపీపీగా అరవింద్ ప్రధానోపా ధ్యాయురాలుగా అఖిల వ్యవహరించారు ఈ కార్యక్ర మంలో ఉత్తమ బోధన చేసినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.